షణ్ముఖ
వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

1st Year Happy Work Anniversary.

Good for Health
Best for Readers

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 17 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

'స్థానిక' కసరత్తు

పోలింగ్ కేంద్రాల గుర్తింపు.. ప్రచురణ

ఎన్నికలెప్పుడు వచ్చినా... సంసిద్ధమైన పీఆర్, ఎస్ఈసీ

ఎన్నికలు వాయిదా పడుతున్నాయనే భావనలో ఉండొద్దని,

ఆయా పనులకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తూనే ఉండాలని అధికారులు, సిబ్బందికి ఆదేశాలు

హైదరాబాద్:

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు మరో మూడు నెలల సమయం పట్టే అవకాశమున్నా, ఎన్నికల పనుల్లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) పూర్తిస్థాయిలో నిమగ్నమైంది. శనివారం జిల్లాలు, మండల స్థాయిలో పోలింగ్ కేంద్రాలను గుర్తించి దానికి సంబంధించిన జాబితాలను జిల్లా, మండల కేంద్రాల్లో ప్రచురించారు. రాష్ట్రవ్యాప్తంగా 570 జెడ్పీటీసీ, 5,817 ఎంపీటీసీ స్థానాల్లో పోలింగ్ కేంద్రాలు ఉన్నట్టు ప్రకటించారు. మరోవైపు ఓటర్ల జాబితాకు సంబంధించిన కసరత్తు సాగుతోంది. ఎన్నికలు వాయిదా పడుతున్నాయనే భావనలో ఉండొద్దని, ఆయా పనులకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తూనే ఉండాలని అధికారులు, సిబ్బందికి పంచాయతీరాజ్ కమిషనరేట్ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, సిబ్బందికి శిక్షణ తదితరాలన్నీ పూర్తిచేసి, ఎప్పుడు ఎన్నికల షెడ్యూల్ వచ్చినా వెంటనే ఎన్నికల విధుల్లో దిగేందుకు సిద్ధంగా ఉండాలని ఈ ఆదేశాల్లో స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు ఎన్నికల ఏర్పాట్లపై జెడ్పీ సీఈవోలు, డీపీవోలు, ఇతర క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో వీడియో, టెలీ కాన్ఫరెన్స్‌లు, గూగుల్‌మీట్‌లు నిర్వహిస్తూనే ఉన్నారు. ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా ఎస్ఈసీ ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పీఆర్ శాఖ ద్వారా పోలింగ్ కేంద్రాల జాబితా, - మిగతా3లో



ఢిల్లీ కొత్త సీఎంపై నిరీక్షణకు తెర..

- బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ సమావేశం ఫిక్స్
- ఢిల్లీ కొత్త సీఎం ఖరారు నేడే!
- రేసులో ముందున్న యువనేత
- ఇప్పటికే చర్చోపచర్చలు సాగిస్తోన్న హైకమాండ్

భారత్‌కు అమెరికా భారీ షాక్!

- భారత్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు అందించే మిలియన్ డాలర్ల నిధుల్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటన
- అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ శాఖ ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ నిర్వహణలో ఉంది
- ప్రధాని మోదీ గతవారం అమెరికాలో పర్యటించారు.

గుడ్డెద్దు చేనులో పడినట్లుగా

కాంగ్రెస్ పాలన ఉంది

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్

సీఎం రేవంత్ రెడ్డి మాటలతోనే పబ్బం గడుపుతున్నారు

బయ్యారం ఐరన్ ఓర్‌లో క్వాలిటీ లేదు

బయ్యారం ఉక్కు ఫ్యాక్టరిపై తాము ఎలాంటి హామీ ఇవ్వలేదు

హైదరాబాద్

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కులమేంటీ..? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు ఒకేతాను ముక్కలని ఆరోపించారు. ఆదివారం వరంగల్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. గుడ్డెద్దు చేనులో పడినట్లుగా కాంగ్రెస్ పాలన ఉందని ఆక్షేపించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలతోనే పబ్బం గడుపుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. కులగణనకు బీజేపీ మద్దతు - మిగతా3లో



కూలిన బతుకులు!

- 42 మంది కార్మికులను చిదిమేసిన బంగారు గని
- ఆఫ్రికా దేశం మాలిలో దుర్ఘటన
- ఒక్కసారిగా విరిగిపడిన కొండచరియలు
- తప్పించుకునేలోపే మృత్యువాత పడిన కార్మికులు

ఎన్నికల సీజన్ లో పుట్టగొడుగుల్లా కొత్త పార్టీలు ఆ తర్వాత అడ్రస్ గల్లంతు

పార్టీ పేరుతో ఇదో రకం నయా వసూలు దందా

ప్రజాదరణ లేకపోయినా బి ఫాం అమ్ముకోవడమే లక్ష్యం

ప్రజాసేవ అంటూ టికెట్ల రూపంలో ప్రజాధనం లూటీ యే లక్ష్యం

ప్రజలు చిన్నా చితక కొత్త పార్టీలను నమ్మి మోసపోవద్దు

తెలంగాణ ప్రజారాజ్యం పార్టి బడుగులను మోసం చేస్తోందా?

ఎన్నికల సమయంలోనే తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ ఎగురుతుంది.. అటు తరువాత మటుమాయం అవుతుంది

ఎలక్షన్ల కోసమే తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ పుట్టు కొచ్చిందా.?

పత్తాలేని పార్టీని నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోవద్దు తస్మాత్ జాగ్రత్త

షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 16 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చిన్నాచితకా పార్టీల పేరుతో కొంతమంది వసూల్ దందా చేయడం ఒక ఆనవాయితీగా మార్చుకున్నారు కొంతమంది విలువలు లేని నాయకులు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చిన్నాచితకా పార్టీ ఓనర్లు ఇక దండు కోవడమే లక్ష్యంగా ప్రజలకు తమ పార్టీ ఉందన్నట్లుగా చిన్న చిన్న ప్రచారాలు, ప్రెస్ మీట్ లు పెట్టడంతో పాటు ఇక బీ ఫాం ఇస్తామంటూ ఇదోరకంగా వసూల్ దందా ను ప్రారంభిస్తున్నారు. ఇన్ని సంవత్సరాల్లో వీళ్ళు ఎక్కడ ఉన్నారో అడ్రస్ కూడా తెలియదు. కానీ ఎలక్షన్లు రాగానే టక్కున గద్దల్లా వాలిపోతారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. అందిన కాడికి డబ్బులు దండు కొని జెండా లేపే పార్టీ తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అని కాంగ్రెస్, బిఆర్ఎస్,బిజెపి పార్టీ నాయకులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల కోసమే ఈ కొత్త పార్టీ పుట్టుకొచ్చిందని ఎన్నికల తర్వాత నామ రూపాలు లేకుండా పోతుందన్నారు. తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో ఎవరూ లేరని ఖచ్చితంగా తేల్చి చెప్పారు. బడుగు

బలహీన వర్గాలకు సేవ చేస్తామనే ముసుగులో ప్రజలకు కుచ్చు టోపి పెట్టే తెలంగాణ ప్రజా రాజ్యం పార్టీ అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఒక్క రోజు ఒక్క సమస్య పైన కూడా పోరాడిన సంఘటనలు లేవని కేవలం ఎన్నికల లబ్ది కోసమే ఏర్పాటైందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. "ప్రతివత పరమాన్నం వండితే తెల్లరేదాగా చల్లారదన్నట్టుగా" రాష్ట్ర ప్రజలు తీవ్రంగా తెలంగాణ ప్రజారాజ్యం పార్టీని వ్యతిరేకిస్తున్నారు. ఇలాంటి పార్టీ ఒకటి ఉందా అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు ఏ రోజు చూడని కొత్త పార్టీ ఏమిటని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. "ట్రైన్ కు దారం కట్టి" తెలంగాణ ప్రజారాజ్యం పార్టీని ఢిల్లీకి లాగినట్టు...ప్రజల నమ్మకం కోసం తూతూ మంత్రంగా ప్రెస్ మీటింగులు పెట్టి వివిధ దినపత్రికల్లో వార్తలు వ్రాయించుకొని మీడియా మిత్రులకు సైతం పంగనామాలు పెట్టి మొండి చెయ్యి చూపించడం ఆనవాయితీగా పెట్టుకున్న తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ అని పలు రాజకీయ పార్టీల నాయకులు దుమ్మెత్తి పోశారు. పొరపాటున కూడా అభ్యర్థులు ఈ పార్టీ ముసుగులో పడి డబ్బు మోసపోవద్దని సూచిస్తున్నారు ఇలాంటి చిన్నా చితకా పార్టీల పేరుతో నాయకులు కోట్లు గడిస్తున్నారని వాటి జోలికి వెళ్లకూడదని పేర్కొన్నారు.

అమ్మ ఆస్తులు.. పూర్తయిన అప్పగింతలు

బెంగళూరు : తమిళనాడు మాజీ సీఎం, ప్రముఖ సినీ నటి జయలలితకు సంబంధించిన ఆస్తులు, ఆస్తి పత్రాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అందించే ప్రక్రియ శనివారం పూర్తయిందని కర్ణాటక ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ జవళి వెల్లడించారు. ఈ కేసు విచారణకు ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు, ఆస్తులను భద్రపరచడంతోపాటు సిబ్బంది నియామకం తదితర అంశాలకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.13 కోట్లు కర్ణాటకకు అందాయని తెలిపారు. జయలలితకు చెందిన 27 కిలోల బంగారంతోపాటు వజ్రాభరణాల్లో 1.5 కిలోల పుత్తడి కత్తి సైతం ఉందని వివరించారు. ఇక పొలాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులతోపాటు11,300 పట్టు చీరలు, 250 శాలువాలు, 12 రిఫ్రిజిరేటర్లు, 10 టీవీలు, 8 వీసీఆర్‌లు, 740 జతల పాదరక్షలు, 610 వెండి వస్తువులు, 27 కిలోల బంగారు ఆభరణాలు ఆ జాబితాలో ఉన్నాయని వివరించారు. 7,040 గ్రాముల 468 వజ్రఖచిత బంగారు ఆభరణాలతో కలిపి మొత్తం 1606 వస్తువులను ట్రంకు పెట్టెల్లో తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించామని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైందని చెప్పారు. శనివారానికి ఆ రాష్ట్ర అధికారులు సరిచూసుకోవడంతో న్యాయసంబంధ వ్యవహారం పూర్తయిందని తెలిపారు. తమిళ ప్రజల ఆరాధ్య దైవం అమ్మగా జయలలిత ఖ్యాతి పొందారు. 2016 డిసెంబర్‌లో ఆమె తీవ్ర అనారోగ్యంతో చెన్నై అపోలో ఆసుపత్రిలో మరణించారు. అయితే పలుమార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పని చేశారు. అక్రమాస్తుల కేసులో ఆమె జైలుకు సైతం వెళ్లారు. ఆమె పాలనలో ఈ కేసులపై ప్రభావం చూపే అవకాశముందని డీఏంకే భావించింది. అందులో భాగంగా ఈ కేస్ను కర్ణాటకలోని పరప్పన్ అగ్రహారానికి బదిలీ చేశారు. నాటి నుంచి ఈ కేసు అంతా అక్కడి న్యాయ స్థానంలోనే సాగింది. అయితే జయలలిత ఆస్తులు తమకు చెందాలంటూ.. ఆమె వారసులం తామేనంటూ పలువురు బంధువులు న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయించారు. కానీ జయలలిత ఆస్తులు తమిళనాడు ప్రభుత్వానికి చెందాలంటూ న్యాయస్థానం స్పష్టమైన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో పరప్పన్ అగ్రహారంలోకి న్యాయ స్థానంలో ఉన్న ఆమెకు సంబంధించిన స్థిర, చర ఆస్తులకు.. ఆరు ట్రంక్ పెట్టల మధ్య తమిళనాడు అధికారులకు.. కర్ణాటక న్యాయ స్థానం.. ఆ రాష్ట్ర ఉన్నతాధికారుల సమక్షంలో అందజేశారు. భారీ భద్రత నడుమ జయలలిత ఆస్తులను తమిళనాడుకు తరలించారు.

రైళ్లు రద్దు కాలేదు, ప్లాట్‌ఫాం మార్చలేదు...

తొక్కిసలాటపై రైల్వే శాఖ వివరణ

న్యూఢిల్లీ: రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగి 18 మంది ప్రయాణికులు మరణించానికి దారితీసిన కారణాలపై భిన్న కథనాలు వినిపిస్తుండటంపై రైల్వే శాఖ వివరణ ఇచ్చింది. ఏ ఒక్క రైలును రద్దు చేయలేదని, ప్లాట్‌ఫాం మారుస్తున్నట్టు ఎలాంటి ప్రకటన కూడా చేయలేదని తెలిపింది. ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు 14వ నెంబర్ ప్లాట్‌ఫాం మీదకు భారీ సంఖ్యలో ప్రయాణికులు గుమిగూడటంతో ఊహించని విధంగా తొక్కిసలాట చోటుచేసుకుందని నార్తరన్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి హిమాన్షు శేఖర్ ఉపాధ్యాయ్ తెలిపారు. "షెడ్యూల్డ్ రైళ్ల ప్లాట్‌ఫాంలను మారుస్తూ మేము ఎలాంటి ప్రకటన చేయలేదు. రైళ్లను కూడా రద్దు చేయలేదు. నిజానికి రద్దీకి అనుగుణంగా సాయంత్రం సమయంలో 5 నుంచి 6 ప్రత్యేక రైళ్లు కూడా వేశాం" అని ఉపాధ్యాయ్ తెలిపారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌కు పెద్దఎత్తున ప్రయాణికులు తరిలివస్తుండటంతో ఢిల్లీ నుంచి ప్రయాగరాజ్‌కు 350 నుంచి 400 రైళ్లు నడుపుతున్నామని చెప్పారు. అయితే ప్రమాద (తొక్కిసలాట) సమయంలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ప్లాట్‌ఫాం 14 నుంచి 12కు ఫుట్‌బ్రిడ్జి మీదుగా కదులుతుండటంతో అనూహ్యంగా తొక్కిసలాట చోటు చేసుకుందన్నారు. కాగా, ప్లాట్‌ఫాం 14, 15కు దారితీసే ఫుట్ ఓవర్ బ్రిడ్జి మెట్ల మీద నుంచి ఒక ప్రయాణికుడు జారి పడటం, వెనుకనున్న వాళ్లు అతనిపై పడటంతో ఒక్కసారిగా పరిస్థితి అదుపుతప్పిందని, ఘోర విషాదం చోటుచేసుకుందని రైల్వే అధికారులు తెలిపారు. రైళ్లు బయలుదేరడంలో జరిగిన జాప్యం, ప్రతి గంటకు 1,500 టిక్కెట్ల అమ్మకాలతో రైల్వేస్టేషన్ వద్ద విపరీతమైన రద్దీ నెలకొని ప్రయాణికుల్లో గందరగోళం నెలకొన్నట్టు మరికొన్ని వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు, తొక్కిసలాట ఘటనపై అత్యున్నత స్థాయి దర్యాప్తునకు రైల్వే శాఖ ద్విస్వభ్య కమిటీని ఏర్పాటు చేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ రైల్వే స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌లను, ఇతర డాక్యుమెంట్లను పరిశీలిస్తోంది. త్వరలోనే నివేదికను సమర్పించనుంది. దీనితో పాటు మృతుల కుటుంబాలకు రైల్వే శాఖ రూ.10 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.1 లక్ష చొప్పున పరిహారం ప్రకటించింది.

భారత్‌కు అమెరికా భారీ షాక్!

భారత ప్రధాని నరేంద్రమోదీ అమెరికా పర్యటన అలా ముగించి ఇలా వచ్చారో లేదో.. భారత్‌కు ట్రంప్ భారీ షాకిచ్చారు. భారత్, బంగ్లాదేశ్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు అందించే మిలియన్ డాలర్ల నిధుల్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ శాఖ బాధ్యతలను ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ నిర్వహిస్తున్నారు. ఎలోన్ మస్క్ సూచన మేరకు ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోదీ గతవారం అమెరికాలో పర్యటించారు. పర్యటన సమయంలో ఇద్దరు నేతలు అమెరికా-భారత్ సంబంధాలను బలోపేతం చేసేలా ముఖ్యమైన ప్రకటనలు చేశారు. ఈ తరుణంలో ట్రంప్ నేతృత్వంలోని ప్రభుత్వం భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి కేటాయించే 21 మిలియన్ల డాలర్లను, బంగ్లాదేశ్ రాజకీయాల్ని బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన 29 మిలియన్ల డాలర్ల మొత్తాన్ని తగ్గించాలని అమెరికా నిర్ణయించినట్లు ఎలోన్ మస్క్ ప్రభుత్వ సామర్థ్య విభాగం డోజ్ ఆదివారం ప్రకటించింది. ఇదే విషయాన్ని డోజ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. కాగా, డొనాల్డ్ ట్రంప్‌ని ప్రధాని మోదీని కలిసిన కొద్ది రోజులకే ఈ ప్రకటన రావడం గమనార్హం. మరోవైపు బంగ్లాదేశ్‌లో, రాజకీయ స్థిరత్వాన్ని పెంపొందించడానికి, ప్రజాస్వామ్య పాలనను మెరుగుపరచడానికి రూపొందించిన కార్యక్రమంలో భాగంగా అమెరికా ఆదేశానికి 29 మిలియన్ డాలర్లను కేటాయిస్తుండేది. తాజాగా ఆ నిధుల కేటాయింపుల్ని ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసింది. హింసాత్మక నిరసనల మధ్య షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని సైన్యం గద్దె దించడంతో దేశం రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. హసీనా భారత్‌కు వచ్చిన తర్వాత మొహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం ఇప్పుడు దేశాన్ని పాలిస్తున్నప్పటికీ, రాజకీయ అస్థిరత కొనసాగుతోంది. అమెరికా ప్రభుత్వం తన విదేశాంగ విధాన వ్యూహాల్లో భాగంగా వివిధ దేశాలలో ప్రజాస్వామ్యం, పాలన కార్యక్రమాలకు తరచుగా నిధులు సమకూరుస్తుంది. అలా భారత్‌లో ఓటింగ్ శాతం పెరగడానికి డబ్బు ఖర్చు చేస్తుంది. తద్వారా ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకుంటుంది. భారత్‌లాంటి ప్రజాస్వామ్య దేశాల్ని ప్రోత్సహించడం ద్వారా చైనా వంటి దేశాల ప్రభావాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంటుంది.

ఈ తప్పు మరో చోట జరగకూడదు.. ఢిల్లీ తొక్కిసలాట తర్వాత ఆ పని చేస్తున్న రైల్వే శాఖ..

ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో ఎంతమంది తమ అయినవారిని కోల్పోయారో తెలియదు. ప్రస్తుతం, తొక్కిసలాట ఎలా జరిగింది. ఏ నిర్లక్ష్యం వల్ల ఈ దుర్ఘటన జరిగిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తొక్కిసలాటలో ఉన్న వారిలో 90 శాతం మంది మహా కుంభమేళా కోసం ఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్తున్న వారే. ఇప్పటికే మహాకుంభమేళా చుట్టుపట్ల వేలాది వాహనాలు నిలిచిపోయాయి. 15 నిమిషాలు వెళ్లాల్సిన దూరానికి కూడా దాదాపు 3 గంటలు పడుతోంది. ఇంత ట్రాఫిక్ ఉన్నప్పటికీ భక్తుల రద్దీ పెరుగుతుందే తప్ప తగ్గటం లేదు. త్రివేణి సంగమంలో భక్త సంద్రాన్ని నియంత్రించేందుకు యూపీ ప్రభుత్వం ఒక పక్క చర్యలు తీసుకుంటుంటే, మరో పక్క రైల్వే శాఖ కూడా అప్రమత్తమైంది. గత నెల జనవరి 13న ప్రారంభమైంది మహాకుంభమేళాలో ఇప్పటివరకూ 50 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నాలు చేశారు. ఫిబ్రవరి 26 చివరిరోజు కావడంతో ప్రయాగ్‌రాజ్‌కు జనప్రవాహం ఆగటం లేదు. వేలాది వాహనాలు త్రివేణి సంగమం వైపు కదలుతున్నాయి. దీంతో ప్రయాగ్‌రాజ్ పొరుగు నగరాల్లోనూ భారీ ట్రాఫిక్ నెలకొంది. ప్రయాగ్‌రాజ్ సరిహద్దులో ఉన్న మధ్యప్రదేశ్‌లోని రేవాలో కూడా వాహనాల సంఖ్య గత 24 గంటల్లో విపరీతంగా పెరిగింది. ఢిల్లీ రైల్వేస్టేషన్లో తొక్కిసలాట ఘటనలో శనివారం 18 మంది చనిపోవడంతో ట్రాఫిక్ మరింత పెరిగింది. దీంతో ఉత్తరప్రదేశ్, బీహార్‌లోని వివిధ రైల్వే స్టేషన్లలో అలర్ట్ ప్రకటించారు. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత, యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ మహా కుంభమేళా వ్యవధిని పొడిగించాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని కోరారు. గత సంవత్సరాల్లో మహా కుంభమేళా 75 రోజులు కొనసాగిందని, ప్రస్తుత షెడ్యూల్ తక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు. రోడ్లపై అధిక సంఖ్యలో భక్తులు ఉన్నారని వారందరికీ పుణ్యస్నానాలు స్నానాలు చేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

కూలిన బతుకులు!

ఓ బంగారు గని కుప్పకూలిన ఘటన ఆఫ్రికా దేశం మాలిలో చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 42 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మాలి దేశంలోని తూర్పు ప్రాంతంలో ఉన్న ఈ గని కొందరు చైనా జాతీయులు నిర్వహణలో ఉంది. ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడడంతో కార్మికులు తప్పించుకోలేకపోయారు. కొన్ని రోజుల వ్యవధిలోనే మాలి దేశంలో జరిగిన రెండో ప్రమాదం ఇది. గత నెల 29న కౌలికోరో ప్రాంతంలో ఉన్న ఓ బంగారు గని కూలిపోయిన ఘటనలోనూ ప్రాణనష్టం జరిగింది. మాలి దేశం ఆఫ్రికాలోని మూడో అతి పెద్ద బంగారం ఉత్పత్తిదారుగా ఉంది. ఇక్కడి జనాభాలో 10 శాతం కంటే ఎక్కువమంది గనులపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నారు. గతేడాది కూడా మాలిలో ఓ బంగారు గని కుప్పకూలి 70 మంది మృత్యువాతపడ్డారు. ఇక్కడి గనుల్లో చాలా వరకు అనుమతులు లేనివే ఉంటాయని తెలుస్తోంది.

మహాకుంభమేళాపై లాలూ ప్రసాద్ యాదవ్

సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: మహాకుంభమేళాపై ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'మహాకుంభమేళాకు అసలేమైనా అర్థం..పర్థం ఉందా..?అది ఓ అర్థం లేని వ్యవహారం' అని లాలూ అన్నారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది దుర్మరణం చెందడం దురదృష్టకరమని వ్యాఖ్యానించే సందర్భంలో లాలూ మహా కుంభమేళాపై ఈ వ్యాఖ్యలు చేశారు. రైల్వేశాఖ విఫలమవడం వల్లే న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగిందన్నారు. రైల్వే మంత్రి దీనికి పూర్తిగా బాధ్యత వహించాల్సిం దేనన్నారు.అయితే మహాకుంభమేళాపై లాలూ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు విరుచుకుపడుతున్నారు. ఈ వ్యాఖ్యలు హిందువులపై ఆర్జేడీ వైఖరిని స్పష్టం చేస్తున్నాయని బీహార్ బీజేపీ చీఫ్ మనోజ్‌శర్మ అన్నారు. బిహార్ ఎన్నికలు వస్తున్న వేళ ఓ వర్గం వారిని బుజ్జగించేందుకే లాలూ మహాకుంభమేళాను టార్గెట్ చేశారని శర్మ మండిపడ్డారు.

ఢిల్లీ కొత్త సీఎంపై నిరీక్షణకు తెర

న్యూఢిల్లీ:ఢిల్లీ కొత్త సీఎం ఎవరన్నదానిపై సస్పెన్స్‌కు తెరపడనుంది. సీఎం పేరును సోమవారం(ఫిబ్రవరి17) జరిగే బీజేపీ కీలక నేతలో భేటీలో ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ సీఎంగా ఎవరిని నిర్ణయించాలన్నదానిపై బీజేపీ హైకమాండ్ ఇప్పటికే చర్చోపచర్చలు సాగిస్తోంది. దీనిపై పార్టీ ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే సీఎం ఎవరన్నది బయటికి పొక్కకుండా బీజేపీ నేతలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఈ విషయంపై ఎవరూ నోరు విప్పకుండా అధిష్టానం స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు చెబుతున్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్‌పై విజయం సాధించిన పర్వేష్‌వర్మకే ఢిల్లీ సీఎంగా ఎక్కువ అవకాశాలున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పర్వేష్‌వర్మతో పాటు ఢిల్లీ మాజీ ప్రతిపక్షనేత విజేందర్‌గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ చీఫ్ సతీష్ ఉపాధ్యాయ,ఢిల్లీ బీజేపీ జనరల్ సెక్రటరీ ఆశిష్ సూద్,ఆర్ఎస్ఎస్ నేత జితేంద్ర మహాజన్ పేర్లు సీఎం రేసులో పరిశీలనలో ఉన్నాయి. కాగా, ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీపార్టీపై బీజేపీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ గెలుపుతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ అధికారం చేపట్టనుంది. కాగా, ఢిల్లీ సీఎం ఎవరనే సస్పెన్స్‌కు మరో 2-3 రోజుల్లో తెరపడే అవకాశం ఉందని బీజేపీ ఎంపీ యోగేంద్ర చందోలియా శనివారంనాడు తెలిపారు. ఒకటి రెండ్రోజుల్లో కీలకమైన పార్లమెంటరీ సమావేశం జరుగుతుందని, అనంతరం దీనిపై స్పష్టత వస్తుందని తెలిపారు. దాదాపు 27 ఏళ్ల నిరీక్షణకు తెరపడి ఫిబ్రవరి 5న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ గెలుచుకోగా, గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని హవా సాగించిన ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ ఛీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు పలువురు కీలక నేతలు ఓటమి చవిచూడగా, మాజీ ముఖ్యమంత్రి అతిషి మాత్రం తన సీటును నిలబెట్టుకున్నారు.

బెంగళూరులో దారుణం.. టోల్‌గేట్ వద్ద అరాచకం!

బెంగళూరు: కర్ణాటకలోని బెంగళూరులో దారుణ ఘటన చోటుచేసుకుంది. టోల్‌గేట్ వద్ద ఓ వ్యక్తిని కారు కొంత దూరం లాకెళ్లి పడేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం.. కర్ణాటకలోని నెలమంగళలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. టోల్‌బూత్ వద్ద ఇద్దరు వ్యక్తుల మధ్య వాగ్వాదం జరిగింది. టోల్‌గేట్ వద్ద ఓ కారును మరో కారు ఓవర్ టేక్ చేయడంతో సదరు కారులో? వ్యక్తి.. ముందుకు వచ్చి కారులో ఉన్న వ్యక్తిని ప్రశ్నించారు. దీంతో, టోల్‌బూత్‌లో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో ముందు కారులో డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి ఆవేశంతో రగిలిపోయాడు. ఈ క్రమంలోనే కారు స్టార్ చేసి.. వాగ్వాదానికి దిగిన వ్యక్తి కాలర్ పట్టుకుని కారును ముందుకు నడిపాడు. ఆ తర్వాత కారు ఆ వ్యక్తిని దాదాపు 50 మీటర్ల దూరం కారు ఈడ్చుకెళ్లింది. కొంత దూరం వెళ్లాక అతడిని వదిలిపెట్టడంతో ఆయన కిందపడిపోయాడు. కారు డ్రైవర్ మాత్రం ఆగకుండా వెళ్లిపోయాడు. ఇక, దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై పోలీసులు

సామూహిక వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రణవ్ బాబు

- ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషం
- అంగరంగ వైభవంగా వివాహ వేడుకలు
- నాన్న పేరు మీద అన్నా చారిటబుల్ ట్రస్టు సేవలు చేయడం గొప్ప విషయం

షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 16 నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి వివాహాలను జరపడం మంచి కార్యక్రమమని,ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందాన్ని కలిగించిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఇళ్ళందకుంట మండలంలోని అపర భద్రాద్రి గా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో పదకొండు మంది జంటలకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,పీసీసీ సభ్యుడు పత్తి కృష్ణారెడ్డి-అనిత దంపతులు అన్నా చారిటబుల్ ట్రస్టు ద్వారా సామూహిక వివాహాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాన్న పేరు మీద అన్నా చారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసి నిరుపేద కుటుంబ సభ్యులకు వివాహ వేడుకలు జరిపించడం గొప్ప విషయమని,ఈ ట్రస్టు ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు జరపాలని ట్రస్టు నిర్వాహకులను కోరారు.

ఈ సందర్భంగా ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన కృష్ణారెడ్డి దంపతులను ప్రణవ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పేద వాడికి కష్టం వస్తే అన్నా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవలు.. పత్తి కృష్ణారెడ్డి పేదవాడికి కష్టం వస్తే అన్నా చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలు చేస్తామని పీసీసీ సభ్యులు కృష్ణారెడ్డి అన్నారు.సామూహిక వివాహాల అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఉచిత

అంబులెన్స్ సౌకర్యంతో పాటు,వేసవి దృష్ట్యా పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో మంచినీటి సరఫరా చేస్తామని తెలిపారు.ట్రస్టు ఏర్పాటుకు కృషి చేసిన కుటుంబ సభ్యులకు, సహకరిస్తున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ కు,ఇతర పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

కరాటే చాంపియన్ షిప్
పోటీలలో హుజూరాబాద్ విద్యార్థులు ప్రతిభ



షణ్ముఖ వెలుగు హుజూరాబాద్ టౌన్ ప్రతినిధి ఫిబ్రవరి 16: గ్లోబల్ శోటో కాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందుతున్న పలువురు కరాటే విద్యార్థులు రాజన్న సిరిసిల్ల లోని కృష్ణ సాయి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన మార్షల్ రాష్ట్ర స్థాయి కరాటే చాంపియన్ షిప్ కరాటే పోటీల్లో హుజురాబాద్ కు చెందిన గ్లోబల్ శోటో కాన్ కరాటే డో ఇండియా విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. 12 సంవత్సరాల కేటగిరిలో కటాస్ లో శ్రీ వెన్నెల గోల్డ్ మెడల్, 8 సంవత్సరాల విభాగంలో కటాస్ లో గౌసియా ఫాతిమా గోల్డ్ మెడల్, 15 సంవత్సరాల విద్యార్థినీ ల విభాగంలో ఆరెంజ్ బెల్ట్ కేటగిరిలో కటాస్ లో జమ్మికుంట మారుతి నగర్ కు చెందిన జున్ను కావ్య గోల్డ్ మెడల్, 13 సంవత్సరాల విభాగంలో కటాస్ లో పి అనుశ్రీ సిల్వర్ మెడల్, 10 సంవత్సరాల విభాగంలో కేటగిరి. %+% సహస్ర కటాస్ లో గోల్డ్ మెడల్, 13 సంవత్సరాల విద్యార్థుల విభాగంలో వైట్ బెల్ట్ కేటగిరీ రంగాపూర్ గ్రామానికి చెందిన సిహెచ్ ఆదిత్య వర్ధన్ గోల్డ్ మెడల్, 11 సంవత్సరాలు ఎల్లో బెల్ట్ కేటగిరీలో సిహెచ్ సాయి చరణ్ కటాస్ లో గోల్డ్ మెడల్ సాధించి ఈ ప్రాంతానికి 7 గోల్డ్ మెడల్స్, ఒక సిల్వర్ మెడల్ సాధించడం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర స్థాయి మార్షల్ కరాటే పోటీల్లో పథకాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు కరాటే నేర్చుకోవడం ద్వార ఆత్మ స్థైర్యం తోపాటు స్నేహ భావాన్ని పెంపొందిస్తుంది అని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్న ఎస్కే జలీల్ ను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో స్పార్క్ మార్షల్ కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ఒలంపిక్స్ లలో పథకాలు సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణం మంచి పేరు తీసుకువస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మాజీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్,

అంబేద్కర్ ఉత్సవ కమిటీ చైర్మన్ ఎండి ఖాలిద్ హుస్సేన్, జ్యోతిరావు పూలే కమిటీ చైర్మన్ ఉప్పు శ్రీనివాస్, 2 వ వార్డు మాజీ కౌన్సిలర్ బి యాదిగిరి నాయక్, ప్రముఖ వ్యాపార వేత్త మొహమ్మద్ సలీం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, గోస్కుల మధు, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మొహమ్మద్ తౌఫిక్, న్యూ కాకతీయ స్కూల్ ప్రిన్సిపాల్ బి రాజ్ కుమార్, డైరెక్టర్ టీ గోపాల్, డైరెక్టర్ వెంగళరావు, గ్లోబల్ షోటో ఖాన్ కరీంనగర్ జిల్లా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు అంబాల ప్రభాకర్, సోషల్ మీడియా నాయకుడు తులసి లక్షణామూర్తి తదితరులు విద్యార్థులను అభినందించారు.

అంగరంగ వైభవంగా "శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 16: 129 - సూరారం డివిజన్ వైష్ణవి నగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన యాగంలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులను తీసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... మనం చేపట్టే ప్రతి కార్యక్రమంలో విజ్ఞాలను తొలగించి శుభాలను చేకూర్చే లక్ష్మీ గణపతి స్వామి వారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో పరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ జక్కుల కృష్ణ యాదవ్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు వేమన్ రెడ్డి, యాదగిరి, అధ్యక్షులు వెంకట నరసయ్య, ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఆలయ కమిటీ సభ్యులు రాము, శ్రీనాథ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, దొర బాబు తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయుడి కుటుంబాన్ని
పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

షణ్ముఖ వెలుగు జమ్మికుంట రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 16: జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో ఇటీవల గుండెపోటు తో మృతి చెందిన నినాదం హుజురాబాద్ ఆర్సి ఇంచార్జి అయిత రాధాకృష్ణ మాతృ మూర్తి రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన టిటిడి బోర్డు మాజీ డైరెక్టర్ దొంత రమేష్, ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి. ఆదివారం రాధాకృష్ణను వారి స్వగ్రామం విలాసాగర్ లో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కోటి మాట్లాడుతూ రాజ్యలక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి ఆ భగవంతుడు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి శ్రీకాంత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో
బిజెపి అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని గెలిపించండి

అడ్డ గూడూరు బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ననుబోతు సైదులు

షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 16: ఉమ్మడి నల్గొండ వరంగల్ మరియు ఖమ్మం ఈనెల 27న జరగనున్న ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సరొత్తం రెడ్డి కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఉపాధ్యాయులను అడ్డ గూడూరు బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు నను బోతు సైదులు కోరారు. 317 జీవో పైన ఉద్యోగుల సమస్యల పైన బిజెపి పార్టీ పోరాటం చేసిందన్నారు. 317 జీవో పైన ఉద్యోగుల తరఫున పోరాటం చేసి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని సమస్యలను పెండింగులో పెట్టారన్నారు. బిజెపి అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి ని గెలిపిస్తే ఉద్యోగ సమస్యల పైన నిరంతరం పోరాటం చేస్తారని అన్నారు

భారీ మొసలి పట్టివేత

షణ్ముఖ వెలుగు మండల ప్రతినిధి ఫిబ్రవరి 16: వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచి రావు పల్లి గ్రామానికి చెందిన నరసింహ అనే రైతు పొలంలో ఆదివారం ఉదయం భారీ మొసలి కనిపించింది. వెంటనే స్థానికులు జిల్లా కేంద్రంలోని సాగర్ స్నేక్ సొసైటీకి సమాచారం ఇచ్చారు. 14 అడుగుల పొడవు.. 300 కేజీల బరువున్న మొసలిని కృష్ణ సాగర్ బృందం తాళ్లతో కట్టి బంధించారు. అనంతరం గ్రామస్థుల సహకారంతో మొసలిని కృష్ణా నదిలో విడిచిపెట్టారు. కృష్ణ సాగర్ మాట్లాడుతూ.. ఎండాకాలం సమీపిస్తున్నందున చెరువుల్లో, కుంటల్లో, కాలువల్లో నీళ్ళు తగ్గడం వల్ల కాలువలకు సమీపంలో ఉన్న పంట పొలాల్లోకి, ఇళ్లల్లోకి మొసళ్ళు చొరబడుతున్నాయని అన్నారు. ప్రజలందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

మహాదేవ్ పూర్ కాళేశ్వరం
అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం

షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 16: భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మరియు కాళేశ్వరం అటవీ ప్రాంతంలో గత వారం రోజులుగా పెద్దపులి తిరుగుతున్నట్లు కొందరు వ్యక్తులు అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. పులి ఆచూకీ కోసం ఫారెస్ట్ అధికారులు వాటి పాద ముద్రలు గుర్తించారు అధికారులు పులి తిరుగుతున్నది వాస్తవమేనని పశువుల కాపరులు అన్నారం మరియు కాళేశ్వరం మహాదేవ పూర్ ఈ ప్రాంతాలలో అడవి లోనికి వెళ్లకూడదని ప్రజలను సూచించారు.అటవీ ప్రాంతంలో తిరుగుతున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఫారెస్ట్ అధికారులు అన్నారు.

వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ
అధ్యక్షుడిని సన్మానించిన యువజన నాయకులు

షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి ఫిబ్రవరి 16: వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ ను వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ యువజన నాయకులు ఆయన పుట్టినరోజు సందర్భంగా సన్మానించారు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ పిలిస్తే పలికే నాయకుడని, ఎలాంటి సమయంలోనైనా అండగా నిలిచి,జిల్లా కాంగ్రెస్ పార్టీలో నూతన వరవడి నింపిన నాయకుడని యువజన నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్, యువజన నాయకులు ప్రవీణ్ కుమార్, పవన్ నారాయణ ఇమ్రాన్, ఆంజనేయులు ,శ్రీనివాసులు, సురేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు
తెలియజేసిన బిఆర్ఎస్వి నాయకులు

మేడబోయిన రాజు యాదవ్



షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 16: తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా తన ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్వి తుంగతుర్తి నియోజకవర్గం నాయకులు మేడబోయిన రాజు యాదవ్

బాధిత కుటుంబాన్ని
పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 16: మల్లాపూర్ మండలంలోని ముత్యం పేట గ్రామానికి చెందిన వుజగిరి లింబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం మృతుడి స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు బొల్లపెల్లి రామ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు వాకిటి భూమా రెడ్డి, లింగంపల్లి అంజయ్య తదితరులు ఉన్నారు.

మంత్రి పొన్నం ను కలిసిన ఎల్లారెడ్డి పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 16: ఎల్లారెడ్డి పేట మండలంలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేయించాలని కోరుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు మండల కాంగ్రెస్ నాయకుడు బుచ్చి లింగు సంతోష్ గౌడ్ వినతి పత్రం అందించారు. హైద్రాబాద్ లోని మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఎల్లారెడ్డి పేట మండల కేంద్రం లోనీ మహాత్మా జ్యోతి భా పూలే డిగ్రీ కళాశాల స్వంత భవన నిర్మాణానికి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎల్లారెడ్డి పేటలో మోడల్ బస్ స్టాండ్, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుంపెటి జనార్దన్ ఉన్నారు.

కట్లకుంట లో సాయినాథ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 16: జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కట్లకుంట గ్రామంలో ఆదివారం జగిత్యాల లోని ప్రముఖ సాయినాథ్ క్రిటికల్ కేర్ హాస్పిటల్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో డాక్టర్ మహేంద్ర నాథ్ కట్లకుంట గ్రామంలో బస్టాండ్ వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని సుమారు 200 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. మెరుగైన వైద్యం కోసం జంబిగద్దె ప్రాంతంలోని సాయినాథ్ హాస్పిటల్ కు ఎప్పుడైన రావచ్చని డాక్టర్ మహేంద్ర నాథ్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ఎంపి వైద్యులు జగదీశ్వర్ రెడ్డి, రమేష్,ప్రసాద్ మజీద్, గ్రామస్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపం చెంది క్రిమి సంహారక మందు తాగి తునికి రాములు ఆత్మహత్య

షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 16: జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ మేడిపల్లి గ్రామానికి చెందిన తునికి రాములు (42) గత సంవత్సరం నవంబర్ నెలలో దుబాయ్ వెళ్ళాడు కాని అక్కడ అతడికి వీసా పడనందున మనస్తాపం చెంది అక్కడి నుండి తన కుటుంబ సభ్యులు కూడా చెప్పకుండా ఈరోజు మేడిపల్లి కి వచ్చి మేడిపల్లి గ్రామ శివారులోని కస్తూర్బా స్కూలు వెనకాల గల క్యాతం దశరథ రెడ్డి వ్యవసాయ పొలంలో జీవితం మీద విరక్తి చెంది క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య తునికి శ్యామల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భారీ స్కామ్.. కోట్లు కొట్టేసిన కేటుగాళ్లు.. వీళ్ల ప్లాన్ తెలిస్తే షాక్ అవుతారు..

నగరంలో మరో భారీ స్కామ్ వెలుగు చూసింది. ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరుతో కేటుగాళ్లు భారీ మోసానికి తెరతీశారు. అమాయకులకు అధిక లాభాలు ఆశ చూపి ఏకంగా రూ.850 కోట్లు కొట్టేశారు. హైదరాబాద్‌లో క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో 2021లో కొంతమంది కంపెనీ పెట్టారు. చిన్న తరహా పెట్టుబడుల పేరుతో ఫోంజి స్కీమ్ ను తీసుకువచ్చారు. ఏజెంట్లను నియమించుకుని అమాయకులకు వల పన్నారు. తక్కువ మ్నెత్తంలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు వస్తాయంటూ నమ్మించారు. ప్రముఖ కంపెనీలతో సంబంధాలు ఉన్నాయంటూ ప్రజలను బురిడీ కొట్టించారు. మ్నెబైల్ అప్లికేషన్ ప్రారంభించి వసూళ్లకు పాల్పడ్డారు. కేవలం 45 నుంచి 180 రోజుల్లోనే 11 నుంచి 22 శాతం రిటన్స్ వస్తాయని చెప్పడంతో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టారు. వారి మాటలు నమ్మిన 6,979 మంది ఏకంగా రూ.1,700 కోట్ల డిపాజిట్లు చేశారు. ఒక్కొక్కరి వద్ద రూ.25 వేల నుంచి రూ.9 లక్షల వరకూ పెట్టుబడుల పేరుతో వసూలు చేశారు కేటుగాళ్లు. అందినకాడికి దోచుకున్న తర్వాత ఈ ఏడాది జనవరి 15 క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులంతా సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. తమ నగదును ఎలాగైనా తిరిగి ఇప్పించాలని వేడుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంస్థ వైస్ ప్రెసిడెంట్ పవన్ కుమార్ ఓదెల, డైరెక్టర్ కావ్య నల్లూరిని అరెస్ట్ చేశారు. పట్టుపడిన ఇద్దరూ అమర్ దీప్ కుమార్, అర్యాన్ సింగ్, యుగంధర్ సింగ్ అనే ప్రధాన నిందితులతో కలిసి వసూళ్లకు పాల్పడినట్లు విచారణలో గుర్తించారు. వీరంతా సేకరించిన రూ.1,700 కోట్లలో రూ.850 కోట్లు తిరిగి చెల్లించారని, మిగతా రూ.850 కోట్లకు కుచ్చుటోపీ పెట్టారని వెల్లడించారు. ఆ నగదును 14 షెల్ కంపెనీలకు దారి మళ్లించారని తెలిపారు.

అధికారుల ఆలోచన విధానంలో మార్పు రావాలి

-మొదటిపేజీ తరువాయి

బయటికి రావడానికి ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు ఇష్ట పడటం లేదు. జనంలోకి రండి అంటే రావడం లేదు. అధికారుల ఆలోచన విధానంలో మార్పు రావాలి. నిబద్ధత ఉన్న ఆఫీసర్లు ఎక్కడ ఉన్నా పోస్టింగ్‌లు వస్తాయి" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ఇంటి పన్నుల వసూళ్ల లో జిల్లాలో మొదటి స్థానాన్ని సాధించిన ఎల్లారెడ్డి పేట మండలం

మండల పంచాయతీ అధికారి జోగం రాజు

షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 16:రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి నిర్దేశించిన ఇంటి పన్నుల లక్ష్యం వంద శాతం పూర్తి చేసి జిల్లాలోనే ఎల్లారెడ్డి పేట మండలం ఇంటి పన్ను,ఇతర పన్నుల వసూళ్లలో మొదటి స్థానాన్ని పొందినట్లు మండల పంచాయతీ అధికారి (ఎం పి ఓ) జోగం రాజు తెలిపారు. మండలంలోని 24 గ్రామాల్లోని 15,395 ఇండ్లకు 2024 -2025 ఆర్థిక సంవత్సరానికి 1,04,97,849 రూపాయల ఇంటి పన్ను,31,36,400 రూపాయల ఇతర పన్నుల ను 2024 ఏప్రిల్ నెలలో డిమాండ్ ఆమోదం పొంది జూలై నెల 2 నుండి జూలై 31 వరకు ఇంటి పన్ను వసూళ్లకు గాను ఇంటి యజమానులకు డిమాండ్ నోటీస్ ద్వారా ఇంటి పన్నులు చెల్లించుటకు సమాయత్తం చేసినట్లు ఎం పి ఓ తెలిపారు. గ్రామాల్లో మైక్ ద్వారా దండోరా వేయించడం ద్వారా పన్నుల వసూళ్లకు చర్యలు చేపట్టి నట్లు, ఇంటి , ఇతర పన్నులు చెల్లింపులతో సంపూర్ణ గ్రామాభివృద్ధి చెందుతుందన్న విషయాన్ని గ్రామంలోని మల్టీ పర్పస్ వర్కర్లు, కారో బార్లు,బిల్ కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులు ఇల్లిల్లు తిరిగి ఇంటి యజమానులకు అవగాహన కల్పించి ఇంటి పన్నులు,ఇతర పన్నులు చెల్లించేలా అవగాహన కలిగించి పన్నులు వసూలు చేశారన్నారు. ఇంటి పన్నులు వంద శాతం వసూలు కాగా ఇతర పన్నులు 71.40 శాతం వసూలు అయినట్లు పూర్తి వసూళ్లకు మరో రెండు నెలల గడువు వుందని మిగిలిన 29 శాతం ఇతర పన్నులను కూడా వసూలు చేస్తామని ఎం పి ఓ తెలిపారు. వసూలు చేసిన ఇంటి పన్నుల వివరాలను ఎప్పటి కప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ పంచాయతీ పోర్టల్ లో భద్ర పరిచారని తెలిపారు. ఉదయం 7 గంటలకే గ్రామాలకు చేరుకొని ఇంటి యజమానులు బకాయి వున్న ఇంటి పన్నుల వసూళ్ల లో కష్టపడిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు,బిల్ కలెక్టర్ లు,కారో బార్లు,సిబ్బంది కి ఎం పి ఓ ధన్యవాదాలు తెలిపారు. ఇంటి పన్నులు చెల్లించి మండలాన్ని జిల్లాలోనే ముందు వరుసలో నిలిచేందుకు సహకరించిన మండలంలోని అన్ని గ్రామాల ఇంటి యజమానులకు ఎం పి ఓ కృతజ్ఞతలు తెలిపారు.

హామ్ లో రహదారుల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

ఆర్ అండ్ బీ రోడ్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

మతిస్థిమితం లేని మహిళను వృద్ధాశ్రమానికి తరలించాలి

షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 16: హామ్ (హైబ్రిడ్ అన్యూటి మోడల్) కింద రోడ్ల నిర్మాణం, మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డి పేట నుంచి మర్రిమడ్ల మార్గం, నర్మాల నుంచి కోళ్ల మద్ది, ముస్తాబాద్ నుంచి రాజక్క పేట, గంభీరావుపేట మండలంలోని లింగన్న పేట మార్గం లోని బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాన్ని కలెక్టర్ ఆదివారం పరిశీలించారు. ఎల్లారెడ్డి పేట మండలం వెంకటాపూర్ నుంచి ముస్తాబాద్ మండలం నామా పూర్, తాళ్లపల్లి నుంచి గూడెం, ఇల్లంతకుంట మండలం ముస్కాన్ పేట నుంచి సిద్దిపేట వరకు హామ్ కింద రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పక్కా ప్రణాళిక ప్రకారం పనులు వెంటనే చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. పనుల పరిశీలనలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణయ్య డి శాంతయ్య అధికారులు నిఖిల్, నవ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు. మతిస్థిమితం లేని మహిళను వృద్ధాశ్రమానికి తరలించాలి ముస్తాబాద్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ సమీపంలో ఓ మతి స్థిమితం లేని మహిళ ఉండగా, కలెక్టర్ తన వాహనాన్ని నిలిపి పరిశీలించారు. ఆమె వివరాలు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన మహిళ అని తెలుపగా వెంటనే ఆ మహిళకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించాలని వెంటనే తంగళ్లపల్లి మండలం మండేపల్లిలోని ఆశ్రమానికి తరలించి సంరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. దీంతో ఆ మతిస్థిమితం లేని మహిళను సఖి వాహనంలో సిరిసిల్ల కు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. మండేపల్లి లోని వృద్ధాశ్రమానికి తరలించారు.

హెచ్- సిటీ పనులకు స్థల పరిశీలన చేసిన కమిషనర్ ఇలంబర్తి

షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 16: శేరిలింగంపల్లి జోన్ లో పలు అభివృద్ధి పనులకు ఆదివారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి స్థల పరిశీలన చేశారు. ఇంటర్ డిపార్ట్ మెంట్ కన్వర్జెన్సీ పర్యటనలో భాగంగా హెచ్ఎండిఎ, వాటర్ వర్క్స్, టిఎస్ఐఐసి పోలిస్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి పరిశీలన చేసారు. వారితో పాటుగా జోనల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్, ప్రాజెక్టు మెయింటెనెన్స్ ఇంజనీరింగ్ అధికారులతో పలు ప్రాంతాల్లో ప్రతిపాదించిన పనుల స్థల పరిశీలన చేసారు. హెచ్-సిటి ద్వారా ప్రతిపాదించిన ఫ్లై ఓవర్లు,రోడ్డు విస్తరణతో పాటుగా జంక్షన్ ఇంప్రూవ్మెంట్ పనుల ప్రతిపాదన పనులను ఈ సందర్భంగా పరిశీలించారు. జంక్షన్ వద్ద హెచ్-సిటి ప్రతిపాదన పనుల వద్ద యుటిలిటీ తొలగింపు తో పాటు స్థల సేకరణకు చర్యలు తొందరగా తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులతో కలిసి కమిషనర్ బస్సులో ప్రయాణించి ప్రతిపాదిత పనుల వద్ద ఆయా శాఖలకు సంబంధించిన యుటిలిటీ విద్యుత్, వాటర్ వర్క్స్, టెలిఫోన్ వైర్లు వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను కోరారు. హెచ్-సిటి పనుల టెండర్ ప్రక్రియ తుది దశలో ఉన్న నేపథ్యంలో పనులను కొనసాగించేందుకు యుటిలిటీలు తొలగింపు చర్యలు ముమ్మరంగా తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆయా హెచ్ ఓడి లను కోరారు.రాష్ట్ర ప్రభుత్వం హెచ్-సిటి పనులను ప్రతిష్టాత్మకంగా అమలు చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆయా శాఖలు సమన్వయంతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ అన్నారు. ఈ సందర్భంగా హెచ్-సిటి ద్వారా ప్రతిపాదించిన పనులైన ఖాజా గూడ జంక్షన్ ,సీపీ ఆఫీస్ గచ్చిబౌలి జంక్షన్, త్రిపుల్ ఐటీ జంక్షన్, విప్రో జంక్షన్, కాంటిన్జెంట్ జంక్షన్, డిఎల్ఎఫ్ రోడ్డు మజీద్ బండ (బొటానికల్ గార్డెన్), చందా నగర్ రైల్వే స్టేషన్, లింగంపల్లి ఫ్లైఓవర్, శ్రీదేవి టాకీస్ గంగారం రోడ్డు, ఆల్విన్ ఎక్స్ రోడ్ తదితర ప్రతిపాదించిన పనుల స్థల పరిశీలన చేసిన జిహెచ్ఎంసి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఎ కమిషనర్ సర్పరాజ్ అహ్మద్, రాష్ట్ర పురపాలక శాఖ డిప్యూటీ సెక్రటరీ ప్రియాంక, వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రెడ్డి, జాయింట్ సి పీ డెవిస్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, టియస్ పి డి సి ఎల్ అధికారులు శేఖర్, పాండ్యన్, జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, వేణు గోపాల్ రెడ్డి, టి యస్ ఐ ఐ సి ఎం డి విష్ణువర్ధన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్, జోనల్ సి పి, ఏ సి పి, ప్రాజెక్టు ఈ ఈ లు, డిప్యూటీ ఈ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

గుడ్డెద్దు చేనులో పడినట్లుగా కాంగ్రెస్ పాలన ఉంది

-మొదటిపేజీ తరువాయి

ఇస్తుందని స్పష్టం చేశారు. 42శాతం రిజర్వేషన్లపై మొదట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులసంఘాలతో చర్చించాలని డిమాండ్ చేశారు. అప్పుడు తమ నిర్ణయం చెబుతామని కిషన్‌రెడ్డి అన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. బయ్యారం ఐరన్ ఓర్‌లో క్వాలిటీ లేదని చెప్పారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరిపై తాము ఎలాంటి హామీ ఇవ్వలేదని అన్నారు. రేవంత్ ప్రభుత్వం వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి లేని విషయాలను కల్పించుకుని మాట్లాడుతున్నారని విమర్శించారు. వారానికి ఒకసారి ఢిల్లీకి వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పెద్దల దగ్గర హాజరువేయించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఇష్టం వచ్చినట్లుగా రేవంత్‌రెడ్డి మాట్లాడితే.. చూస్తు ఊరుకోమని హెచ్చరించారు. రేవంత్ దృష్టి మరల్చినంత మాత్రాన ఇచ్చిన హామీలను తెలంగాణ ప్రజలు మరచిపోరని కిషన్‌రెడ్డి చెప్పారు.

రేవంత్ ప్రభుత్వంపై వ్యతిరేకత..

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజల్లో తిరగలేని పరిస్థితి రాబోతోందని కిషన్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఇలాగే వ్యతిరేకత వచ్చిందని.. అందుకే కాంగ్రెస్ విజయం సాధించిందని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించిందని మండిపడ్డారు. అన్నివర్గాల ప్రజలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పదేళ్లు పట్టింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే వ్యతిరేకత మూటగట్టుకుందని చెప్పుకొచ్చారు.